

చీటకోడూర్ నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

## సీఎం సభకు భారీగా తరలిన శ్రేణులు, ప్రజలు

నర్మెట, నవంబర్ 18 : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు జనగామ జిల్లా నుంచి వేలాదిగా శ్రేణులు, ప్రజలు తరలి వెళ్లారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో వారంతా తరలివెళ్లారు. నర్మెట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సీఎం సభకు తరలివెళ్లారు. తరలిన వారిలో బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కోఆర్డినేటర్ పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రామిని శివరాజ్, ఆమెడపు కమలాకర్‌రెడ్డి ఉన్నారు.

**జనగామ మండలం నుంచి తరలిన శ్రేణులు**

జనగామ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల నుంచి చేర్యాల పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద స భకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించాలనే సంకల్పంతో సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

# గులాబీ జెండా ఎగురడం ఖాయం

**జనగామ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

బచ్చన్నపేట, నవంబర్ 18 : తెలంగాణ రాష్ట్రంతోపాటు జనగామలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం జనగామ నుంచి చేర్యాలకు సీఎం సభకు వెళ్తూ మండలంలోని వీఎస్సార్‌నగర్‌లో కొద్దిసేపు ఆగి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముచ్చటగా సీఎం చేయడం ఖాయమన్నారు. ఏ ఊరిలో చూసినా గులాబీ గుబాళింపే కన్పిస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. రైతు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. జనగామ నుంచి కాంగ్రెస్ బరిలో నిలిచిన కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇప్పటికే నాలుగు పార్టీలు మారాడని అన్నారు. అలాంటి వ్యక్తి ప్రజలకు ఏం సేవ చేస్తాడన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ గడ్డ బిడ్డే అన్నారు. ఆయనను స్వయంగా సీఎం కేసీఆర్ పంపించారని వెల్లడించారు. పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే, బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు.



చేర్యాల సీఎం సభకు వెళ్తున్న ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మండల బీఆర్ఎస్ నేతలు

కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, సర్పంచ్ కోనేటి స్వామి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, మండల నాయకులు చంద్రారెడ్డి, పూర్ణచందర్, కనుకయ్య, ఫిరోజ్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, సిద్ధిరాంరెడ్డి, సిద్ధులు, నరేందర్, వినోద్, మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, గుర్రపు బాలరాజు, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వేముల బాలరాజు, నరెడ్ల బాల్‌రెడ్డి, తొగిటె బాల్‌రెడ్డి, నర్సిములు, దాసారం శ్రీనివాస్, రాజు, వెంకట్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న తిరుపతిరెడ్డి

## బీజేపీకి ముక్కెర తిరుపతిరెడ్డి రాజీనామా

**సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక..**

బచ్చన్నపేట, నవంబర్ 18 : బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడితోపాటు ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు శనివారం మండలంలోని దబ్బగుంటపల్లికి చెందిన సామాజిక సేవా కార్యకర్త ముక్కెర తిరుపతిరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు ఆయన వెల్లడించారు. బీజేపీ తీసుకున్న విధానాలు, నిర్ణయాలు నచ్చక తను స్వచ్ఛందంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో ఆయన అనుచరవర్గంతో బీఆర్ఎస్‌లో చేరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపునకు పాటుపడాలని కేసీఆర్ తిరుపతిరెడ్డికి సూచించారు.

## భారీ మెజార్టీతో రెడ్యా గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు

మరిపెడ, నవంబర్ 18 : బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య కుట్రదారుల పాలనలో దోపిడీకి గురైన తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకుంటేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, స్వయం పాలన అందజేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. జాతీయ రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు తమ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో అందుతున్న సంక్షేమం పథకాలు దేశంలో ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక చైర్మన్ గుగులోత్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పానుగోత్ రాంలాల్, ఉప్పల నాగేశ్వరరావు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌కు అండగా ఉందాం

**బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర**

14 ఏళ్ల పాటు సీఎం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారని బంగారు తెలంగాణ సాధనకు భీజం వేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. శనివారం మండలంలోని గుండెపూడి గ్రామంలో స్థానిక సర్పంచ్ నూకల కిషన్ రెడ్డితో కలిసి ఇంటింటా ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.400కు వంట గ్యాస్, ఇంటింటికీ సన్నబియ్యం, రూ.16 వేల రైతుబంధు, రూ.5 లక్షల సీఎం కేసీఆర్ బీమా తదితర సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ యువతకు బంగారు బాట వేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి విశేషమైందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల ముందు మాత్రమే కనిపిస్తారన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు.



వెంకటాపురం ప్రచారంలో పాల్గొన్న కడియం శ్రీహరి

## కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఇవ్వలేదు
- కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ల్యాండ్ పూలింగ్ చేయనివ్వమని హామీ
- అవకాశం ఇవ్వండి.. ఆదర్శంగా తీర్చిదిద్దుతా..
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

ఐనవోలు, నవంబర్ 18 : 'కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వలేదని, కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురంలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించి వెంటనే తెలంగాణ ఇస్తే మన బిడ్డలు చనిపోయేవారు కాదని, జాప్యం చేశారు కాబట్టే వందలాది మంది అత్మబలిదానాలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన బిడ్డల ఆత్మబలిదానాలకు కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ల్యాండ్‌పూలింగ్ చేయనివ్వమని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించండి. మీరు కోరిన పనులన్నింటినీ ఆరు నెలల్లో పూర్తి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీకి ఎన్నికల మీదే యావ ఉన్నదని, పేద ప్రజల కోసం పథకాలను కొనసాగించాలనే అలోచన లేదన్నారు. రైతుబంధు, దళిత బంధు, రైతు రుణ మాఫీతో పేదలకు లబ్ధి జరుగుతుంటే ఆ పార్టీలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ఈ పథకాలను ఆపాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చూస్తున్నారని, ప్రజలే ఆలోచన చేయాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే వారికి ప్రజలు గుర్తుకు వస్తాయని, బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర సంపదను పెంచి ప్రజలకు పంచాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలో రాబోయే 5 ఏళ్లలో రైతుబంధును రూ.16వేలు, ఆసరా పింఛన్ రూ.5 వేలు, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేలు, రూ.400లకే ప్రతి ఇంటికీ గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదాసు వెంకటేశ్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కర్ణాకర్, మండలాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఎంపీపీ మార్నేని మధుమతి, ఎంపీటీసీ పిండి మాధవి, సర్పంచ్ గోరె రేణుక, గ్రామ అధ్యక్షుడు రామారావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న

## కేంద్ర ప్రభుత్వ విధానాలతో పెరిగిన ధరలు

పాలకుర్తి, నవంబర్ 18 : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత తీవ్రమై ధరలు ఆకాశాన్ని అంటాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందన్నారు. మతాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడు కుంటున్నారన్నారు. భిక్షపతి, యాకమ్మ, లక్ష్మి, ప్రవీణ్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

## 'క్రీస్తుజ్యోతి'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

జనగామ రూరల్, నవంబర్ 18 : మండలంలోని యశ్వంతాపూర్ గ్రామంలోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ డీ విజయల్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



గుండెపూడిలో ప్రచారం చేస్తున్న డీఎస్ రవిచంద్ర

## రెడ్యానాయక్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు**

మరిపెడ, నవంబర్ 18 : డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ, డోర్నకల్ పట్టణ కేంద్రాలను పురపాలిక కేంద్రాలుగా ఏర్పాటు చేసి, రూ. 200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రంలో రూ.36 కోట్లతో వంద పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్యం ప్రజలకు అందనుందన్నారు.